క్లుప్తంగా

పోషకాహారంతో ఆరోగ్యం పదిలం


మాట్లాడుతున్న డిప్యూటీ డీఈఓ

గూడూరురూరల్: పోషకాహారంతో ఆరోగ్యం పదిలంగా ఉంటుందని గూడూరు డిప్యూటీ డీఈఓ శివప్రకాష్‌రెడ్డి అన్నారు. గూడూరు ఐసీడీఎస్ ప్రాజెక్ట్ విందూరు సెక్టార్ పరిధిలోని నెల్లటూరు పంచాయతీ గోగినేనిపురం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం జాతీయ పోషకాహార మాసోత్సవానికి హాజరై ప్రారంభించారు. ఎంఈఓ–2 కాంచన, సీడీపీఓ మెహబూబీ, సూపర్‌వైజర్ బి.హైమావతి, అంగన్‌వాడీ కార్యకర్తలు రమణకుమారి, ఉమ, కామాక్షి, శోభా, హైమావతి, శ్రీదేవి పాల్గొన్నారు.

రెండు ప్రొక్లైనర్ల పట్టివేత

సైదాపురం: అక్రమంగా ఖనిజ సంపదను తీస్తున్న రెండు ప్రొక్లైనర్లను గురువారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చల్లా వాసు తెలిపారు. చాగణం, రాజుపాళెం పరిసరాల్లో అక్రమ తవ్వకాలు సాగిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఆప్రాంతంలో దాడులు చేశారు. రెండు ప్రొక్లైనర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ చెప్పారు.

ఆలయ భూములకు వేలం

కోట: గూడలి కొండపై వెలసిన భీమేశ్వరస్వామి ఆలయ భూములకు గురువారం దేవదాయశాఖ ఈఓ శశాంక్ బహిరంగ వేలం నిర్వహించారు. మూడేళ్ల లీజు ప్రాతిపదికన నిర్వహించిన వేలంలో రూ.9.42లక్షలు వచ్చినట్లు ఈఓ తెలిపారు. గూడలి సంగమేశ్వరస్వామి ఆలయానికి నిర్వహించిన వేలంలో రూ.1.76 లక్షలు ఆదాయం వచ్చిందన్నారు. గూడలి ఉపసర్పంచ్ పి.విజయసారథిరెడ్డి, సొసైటీ చైర్మన్ హనుమంతరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

ఓజిలి: వేలం పాటలో భూములు దక్కించుకున్న రైతులు ప్రభుత్వ నిబంధనలు పాటించాలని గూడూరు డివిజన్ దేవదాయశాఖ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసబాబు పేర్కొన్నారు. భట్లకనుపూరు గ్రామంలో శ్రీజ్ఞానప్రసూనాంబసమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ భూములు 74.46 ఎకరాల భూమికి ఈఓ శాంతారావు గురువారం వేలం పాట నిర్వహించారు. ఈఓ మాట్లాడుతూ రూ.7.84 లక్షలు వేలంలో వచ్చిందన్నారు. ఆలయ చైర్మన్ జయరామిరెడ్డి, ఎంపీపీ అరుణారెడ్డి, వెంకట్‌రెడ్డి, సిబ్బంది హరికుమార్‌రెడ్డి, యుగంధర్ పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న ఆటో

గూడూరురూరల్: ముందు వెళుతున్న లారీని ఆటో ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. ఈ సంఘటన గురువారం గూడూరు సమీపంలో చోటుచేసుకుంది. చిల్లకూరు మండలం తొణుకుమాల గ్రామానికి చెందిన 10 మంది పైగా నెల్లూరులో జరిగే శుభకార్యానికి ఆటోలో బయలుదేరారు. అయితే ఆటోడ్రైవర్ వేగంగా నడుపుతూ ముందు వెళుతున్న లారీని ఢీకొట్టాడు. ప్రమాదంలో సుజాత, వెంకటరమణయ్య, వెంకటరమణమ్మలకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను గూడూరు ప్రభుత్వ ఏరియా ఆస్పత్రికి తరలించారు.

చట్టబద్ధత కల్పించాలి

ఓజిలి: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని సూళ్లూరుపేట నియోజకవర్గ ఎంఎస్పీ ఇన్‌చార్జ్ కుక్కమల్లి రవిమాదిగ అన్నారు. మండల కార్యాలయం వద్ద గురువారం రిలే నిరాహార దీక్షలు చేశారు.

ఆర్థికంగా ఎదిగేందుకు తోడ్పాటు

ఓజిలి: మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం ఆర్థిక తోడ్పాటును అందిస్తుందని ఐబీ ఏపీఎం డాంగే యాదవ్ అన్నారు. మండల వెలుగు కార్యాలయంలో విషన్ బిల్డింగ్ భాగంగా ఏపీఎం సీసీలకు శిక్షణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఏపీఎం నిర్మలమ్మ పాల్గొన్నారు.

అనుమతులు తప్పనిసరి

రాపూరు: వినాయక చవితి వేడుకలకు పోలీసుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని రాపూరు సీఐ సుబ్రమణ్యం అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు.

దక్కిలి: వేడుకలకు అనుమతులు తప్పనిసరి అని ఎస్ఐ నాగరాజు తెలిపారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వేడుకలను నిర్వహించే నిర్వాహకులు ముందుగా స్థానిక పోలీసుస్టేషన్‌లో దరఖాస్తు చేసుకుని, గూడూరు డీఎస్పీ కార్యాలయం నుంచి అనుమతులు పొందాలన్నారు.

నాయుడుపేటటౌన్: వేడుకలకు అనుమతులు తప్పనిసరని సీఐ నరసింహారావు సూచించారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. విగ్రహాలు నెలకొల్పేవారు ముందస్తుగా పోలీస్‌స్టేషన్‌లో దరఖాస్తులు చేసుకుని అనుమతిపొందాలన్నారు.

ఆశ్రమ నిర్మాణానికి చేయూత


విరాళం అందజేత

నాయుడుపేటటౌన్: స్థానిక నిర్మాణ పనుల కోసం నాయుడుపేట రూరల్ సీఐ వైవీ సోమయ్య గురువారం రూ.10 వేలు విరాళంగా ఇచ్చారు. సీఐ, కుమార్తెలు మౌనిక, శృతితో కలిసి నగదు ఇచ్చి ఆశ్రమంలోని వృద్ధులకు పండ్లు అందజేశారు. ఆశ్రమ నిర్వాహకులు సునీత, బెన్ని పాల్గొన్నారు.

ప్రజల పక్షపాతి జగనన్న

• నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి


లబ్ధిదారులకు పింఛన్ అందజేస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి


కౌన్సిలర్లతో చర్చిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరిరూరల్: సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రజల పక్షపాతిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్నారని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు, వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని 25 వార్డు కాంపాళెంలో గురువారం నేదురుమల్లి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు ఆయన వెళ్లి ప్రభుత్వ సంక్షేమ లబ్ధిని వివరిస్తూ బుక్‌లెట్లు అందజేశారు. నేదురుమల్లి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల మంచి కోసం ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తున్నారన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అన్ని ప్రాంతాలను జీజీఎం నిధుల ద్వారా సమాంతర అభివృద్ధికి ప్రత్యేక చొరవ తీసుకోనున్నట్లు తెలియజేశారు. అనంతరం కొత్తగా మంజూరైన పింఛన్లను లబ్దిదారుల ఇంటి వద్దకే వెళ్లి పంపిణీ చేశారు. జేసీఎస్ కన్వీనర్ ప్రసాద్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్ సుభావలి, పట్టణ కన్వీనర్ జి.ఢిల్లీబాబు, వైస్ చైర్మన్ బాలయ్య, కౌన్సిలర్లు రాధమ్మ, చంద్రశేఖర్, పి సుబ్బారావు, శ్రీనివాసులు, వహిద, నేతలు సురేష్, రామయ్య, నాగభూషణం, చెంచుప్రసాద్, అంజనాదేవి పాల్గొన్నారు.

వైభవోపేతంగా పోలేరమ్మ జాతర

వెంకటగిరిరూరల్: వెంకటగిరి గ్రామ దేవత పోలేరమ్మ జాతరను సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర పండుగగా గుర్తించి జీఓ విడుదల చేయడంపై రాష్ట్ర పండుగ హోదాలో 4, 5వ తేదీల్లో నిర్వహించనున్న పోలేరమ్మ జాతరను వైభవోపేతంగా నిర్వహించేందుకు సన్నాహాలు సిద్ధం చేస్తున్నట్లు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. స్థానిక నేదురుమల్లి నివాసంలో జాతర నిర్వహణపై మున్సిపాలిటీలోని 25వ వార్డు కౌన్సిలర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దశాబ్దాల చరిత్ర కలిగిన పోలేరమ్మ జాతరను ఈ ఏడాది రాష్ట్ర పండుగగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇందుకు వార్డు కౌన్సిలర్లు తమ వంతు సహకారాలు అందించాలన్నారు. అనంతరం జాతర నిర్వహణ విధి విధానాలపై చర్చించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

జగనన్న పరిపాలన సువర్ణ అధ్యాయం

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా భావించి సువర్ణ పరిపాలనకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాంది పలుకుతున్నారని నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. బాలాయపల్లి మండలంలోని అలిమిలి, పల్లిపాడు గ్రామాల్లో నేదురుమల్లి గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గడప గడపకు వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. ఎంపీపీ జి.భాస్కర్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ ఎస్.భాస్కర్‌రావు, కల్యాణ్‌రామరెడ్డి, కిషోర్‌రెడ్డి, సురేంద్ర, జగన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం తిరుపతి అధ్యక్షుడు ఎన్.సురేష్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు వి. కార్తీక్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బి.మురళీమోహన్‌రెడ్డి, ఎంపీటీసీ మాధవి పాల్గొన్నారు.

విద్యతోపాటు క్రీడలపై ఆసక్తి చూపాలి


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

• క్రీడా పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

నాయుడుపేట: విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై ఆసక్తి చూపాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య సూచించారు. జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం మండల స్థాయి ఆటల పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. అందులో భాగంగానే విద్యార్థులలో క్రీడా నైపుణ్యం వెలికి తీసేలా రాష్ట్ర వ్యాప్తంగా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థులు మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించాలన్నారు. విద్యార్థులు క్రీడాస్ఫూర్తిని అలవరుచుకుని ముందుకు సాగాలన్నారు. రెండు రోజులపాటు మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు సంబంధించి అండర్–14, 17 విభాగాల్లో నిర్వహించే క్రీడా పోటీల్లో పాల్గొనే విద్యార్థులను ఎమ్మెల్యే పరిచయం చేసుకున్నారు. ఎంఈఓలు శాంతి, మునిరత్నం, పీడీలు, పీఈటీలు, మున్సిపల్ చైర్‌పర్సన్ కె.దీపిక, ఎంపీపీ కె.ధనలక్ష్మి పాల్గొన్నారు.

చిరస్థాయిగా సంక్షేమ పథకాలు


పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి

నాయుడుపేటటౌన్: కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తూ అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతున్నారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో కొత్తగా మంజూరైన పింఛన్లను 196 మంది లబ్దిదారులకు గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దీపిక, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఎంపీపీ ధనలక్ష్మి, మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యంరెడ్డి, నేతలు కె. మాధవరెడ్డి, చెంచయ్య, సి.కుమార్, బి మల్లికార్జున రెడ్డి, కె.జయరామయ్య, సీహెచ్ చెంగయ్య, డి.రవి, రత్నశ్రీ, సిద్ధయ్య, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

ఫ్లైఓవర్ త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు

• ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరురూరల్: పట్టణంలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకుంటున్నట్లు గూడూరు ఎమ్మెల్యే వెలగపల్లి వరప్రసాద్‌రావు తెలిపారు. గూడూరులోని ఎమ్మెల్యే నివాసంలో గురువారం ఆర్‌అండ్‌బీ, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గూడూరు రెండో పట్టణానికి వెళ్లేందుకు నిర్మించిన ఫ్లైఓవర్ 12 ఏళ్లగా అసంపూర్తిగా నిలిచిపోయిందన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పనులు ప్రారంభించడానికి నిధులు మంజూరు చేశారని చెప్పారు. దీంతో ఐసీఎస్ రోడ్డు నుంచి సొసైటీ సెంటర్ వరకు 90 శాతం ఆక్రమణల తొలగింపు పూర్తయిందన్నారు. రెండు కట్టడాల వారు కోర్టుకు వెళ్లారన్నారు. ఫ్లైఓవర్ నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్‌అండ్‌బీ ఈఈ రామాజనేయులు, విద్యుత్ శాఖ ఈఈ ఇస్మాయిల్ అహ్మద్ పాల్గొన్నారు.

పేదలకు చీరల పంపిణీ


చీరలు పంపిణీ చేస్తున్న దాతలు

సైదాపురం: చాగణంలో గురువారం కె.కృష్ణారెడ్డి మూడవ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా 150 మంది పేద మహిళలకు చీరలను అందజేశారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా వైఎస్సార్‌సీపీ కార్యవర్గ సభ్యులు వి. ప్రభాకర్‌రెడ్డి, సర్పంచ్ పెంచలయ్య, చిరంజీవి, నేతలు చంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, శేఖర్‌రెడ్డి, బి.వేణుగోపాల్‌రెడ్డి ,జయరెడ్డి, సుబ్బరాఘవరెడ్డి, చిరంజీవి, ఆవుల కృష్ణయ్య పాల్గొన్నారు.

పండుగలా కొత్త పింఛన్ల పంపిణీ


లబ్ధిదారులకు పింఛన్ ఇస్తున్న నేతలు


వెంకటగిరిలో..


చిల్లకూరులో

ఓజిలి: మానమాల గ్రామ పంచాయతీలో 15 మందికి కొత్త పింఛన్‌లను లబ్ధిదారులకు గురువారం అందజేశారు. వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శోభారాణి, ఉప సర్పంచ్ హరనాథ్‌రెడ్డి, నేతలు సాయివెంకటేష్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి రమేష్ పాల్గొంటారు.

152 మందికి పింఛన్లు

సూళ్లూరుపేట రూరల్: మండలంలోని ఎనిమిది సచివాలయాల్లో 152 మందికి కొత్త పింఛన్లు మంజూరయ్యాయని ఎంపీడీఓ ప్రమీలా రాణి తెలిపారు.

వెంకటగిరిలో..

వెంకటగిరిరూరల్: పట్టణంలోని 12వ వార్డు మల్లమ్మగుడి సచివాలయ పరిధిలో మంజూరైన కొత్త పింఛన్లను మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ లబ్దిదారులకు గురువారం పంపిణీ చేశారు. పద్మశాలి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ నక్కా వెంకటేశ్వర్లు, వార్డు కౌన్సిలర్ గోపాల కృష్ణ, సచివాలయం కన్వీనర్ సుబ్రమణ్యం ల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: బల్లవోలు సచివాలయంలో కొత్తగా మంజూరైన 21 పింఛన్లను సర్పంచ్ దువ్వూరు మంజులమ్మ చేతుల మీదుగా అందజేశారు. నేతలు మారంరెడ్డి అమరనాథరెడ్డి, దువ్వూరు చంద్రశేఖరరెడ్డి, పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ రిలే దీక్షలు

గూడూరురూరల్: ఈనెల 18 నుంచి 22వ తేదీ వరకు జరగనున్న పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ గురువారం గూడూరులోని గ్రామోద్యోగుల భవనం వద్ద ఎమ్మార్పీఎస్, ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు చేశారు. జిల్లా ఇన్‌చార్జి మందా పెంచలయ్య మాదిగ నేతలు జి.శ్రీనివాసులు మాదిగ, పి.మస్తాన్ మాదిగ, జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి పాల్గొన్నారు.

జాతీయతను నిలబెట్టేది హిందీ


బహుమతులు అందజేస్తున్న శివప్రకాష్‌రెడ్డి

గూడూరురూరల్: జాతీయతను నిలబెట్టేది హిందీయేనని, దేశంలో ఏ మూలకెళ్లినా అనుబంధాలు పెంచేశక్తి హిందీభాషకు ఉందని గూడూరు డివిజన్ ఉప విద్యాశాఖాధికారి యూ.శివప్రకాష్‌రెడ్డి అన్నారు. హిందీ దినోత్సవం సందర్భంగా గురువారం నెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి హాజరై హిందీ భాష విశిష్టతను విద్యార్థులకు వివరించారు. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. రిటైర్డ్ హిందీ టీచర్లు లక్ష్మీనారాయణ, చెంచుకృష్ణయ్యలను సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం పార్వతమ్మ పాల్గొన్నారు.


చింతవరంలో ప్రేమ్‌చంద్ సైకత శిల్పం

జాతీయ భాషపై మక్కువ పెంచుకోవాలి

చిల్లకూరు: జాతీయ హిందీ దివాస్‌ను పురస్కరించుకుని చింతవరం, వరగలి జెడ్పీ ఉన్నత పాఠశాలల్లో గురువారం విద్యార్థులతో పలు కార్యక్రమాలను హిందీ టీచర్‌లు చేయించారు. చింతవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రముఖ హిందీ కవి ప్రేమ్‌చంద్ సైకత శిల్పాన్ని రూపొందించి అందరి చేత మన్ననలు పొందారు. అలాగే వరగలి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందించారు. హెచ్‌ఎంలు శివసుబ్రహ్మణ్యం, మరుద్వతి, హిందీ టీచర్‌లు ఏవీకే సుజాత, నస్రీన్, రజనీ పాల్గొన్నారు.

ఆరోగ్య సురక్ష పక్కాగా నిర్వహించాలి


అవగాహన కల్పిస్తున్న ఎంపీపీ రాజశేఖర్

దక్కిలి: ఈనెల15 నుంచి ప్రారంభం కానున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది విజయవంతం చేయాలని ఎంపీపీ గోను రాజశేఖర్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష నిర్వహించారు. ఎంపీడీఓ ప్రసన్నకుమారి, వైద్యాధికారిణి బిందు ప్రియాంక, ఎంఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు


దక్కిలి: విజేతలకు బహుమతుల ప్రదానం


వాకాడు: మాట్లాడుతున్న ఎంఈఓ


చిల్లకూరులో..


కోటలో పోటీలను ప్రారంభిస్తున్న నేతలు, టీచర్లు

దక్కిలి: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తహసీల్దార్ రమేష్‌బాబు తెలిపారు. స్థానిక ఏపీ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాల క్రీడాప్రాంగణంలో గురువారం మండలంలోని పాఠశాల విద్యార్థులకు అండర్ 14, అండర్ 17 విభాగాల్లో వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. పోటీలను ఎంపీపీ గోను రాజశేఖర్, జేసీఎస్ మండల కన్వీనర్ చింతల శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. అనంతరం గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఎంఈఓలు వెంకటేశ్వర్లు, జగదీష్‌బాబు, నేతలు దువ్వూరు రవీంద్రారెడ్డి, నారాయణరెడ్డి, ఎంపీడీఓ ప్రసన్నకుమారి, ఎస్ఐనాగరాజు, గురుకులం ప్రిన్సిపల్ శ్రీదేవి, పీడీలు, పీఈటీలు పాల్గొన్నారు.

వాకాడులో..

వాకాడు: స్థానిక బాలయోగి గురుకుల పాఠశాలలో గురువారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడాపోటీలు ప్రారంభమయ్యాయి. ఎంపీడీఓ గోపీనాథ్ జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఎంఈఓ నసీం అలీ, ప్రిన్సిపల్ రామానుజఆచార్య, హెచ్‌ఎంలు ప్రవీణ్‌కుమార్, వెంకటయ్య పాల్గొన్నారు.

చిల్లకూరులో..

చిల్లకూరు: చిల్లకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పోటీలను రెండవ రోజు నిర్వహించారు. చిల్లకూరు జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం కోదండరామయ్య, పీడీలు పాల్గొన్నారు.

ఉత్సాహంగా క్రీడలు

కోట: కోట జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం మండల స్థాయి క్రీడా పోటీలను ఎంపీపీ దాసరి అంజమ్మ ప్రారంభించారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించారు. తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ భవాని, ఎంఈఓ మస్తానయ్య, ఎంపీటీసీ సభ్యులు మొబీన్, షంషుద్దీన్, సురేష్, నేత నాగేశ్వరరావు పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: క్రీడా పోటీలు రాపూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో గురువారమూ జరిగాయి. పోటీల ఎంపికలో 18 జట్లను ఎంపిక చేసినట్లు కో ఆర్డినేటర్ రమేష్ తెలిపారు.

ఓజిలిలో..

ఓజిలి: వాకాటివారికండ్రిగ గ్రామంలోని ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలో క్రీడాపోటీలు గురువారం జరిగాయి. ఎంఈఓ చంద్రయ్య రెండవ రోజు పోటీలను ప్రారంభించారు. ఎంఈఓ శైలజ, ప్రిన్సిపల్ రజనీకుమారి, పీడీలు హరిబాబు, పరందామయ్య, చెంచుకుమార్, రమేష్, మల్లి, మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

తడలో..

తడ: మండలంలో జరుగుతున్న క్రీడా పోటీల్లో రెండో రోజు జరిగిన పోటీల్లో పలు జట్లు విజేతలుగా నిలిచాయి. ఖోఖో అండర్ 17 విభాగంలో వాటంబేడు ఉన్నత పాఠశాల విన్నర్‌గా నిలవగా అక్కంపేట మోడల్ స్కూల్ విద్యార్థులు రెండో స్థానంలో నిలిచారు. అదేవిధంగా అండర్ 14 విభాగంలో అక్కంపేట మోడల్ స్కూల్ విద్యార్థులు విన్నర్ కాగా వాటంబేడు ఉన్నత పాఠశాల విద్యార్థులు రన్నర్‌గా నిలిచారు. వాలీబాల్ అండర్ 17 విభాగంలో తడ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారథీ సందర్భంగా వీరిని ఎంఈఓ మల్లిఖార్జునరావు అభినందించారు.

పెళ్లకూరులో..

పెళ్లకూరు: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ఈనెల 15, 16 తేదీల్లో మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు బుధవారం మండల విద్యాశాఖ అధికారి శంకరయ్య తెలిపారు. క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామన్నారు.